క్లుప్తంగా

వాటర్ ప్లాంట్ ప్రారంభం

డోర్నకల్ : మండలంలోని గొల్లచర్లలో బీఆర్ఎస్ నాయకుడు కల్లెపు సతీష్‌కుమార్ తన తల్లి సత్యవతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సతీష్‌మార్ తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణ, భిక్షంరెడ్డి, సమ్మిరెడ్డి, ఉపేందర్, వెంకన్న, సుధ, శ్రీజ, శ్రావణి పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్ ఏర్పాటు



నెహ్రూసెంటర్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయ్‌కుమార్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, ఆశ కార్యకర్త రేణుక పాల్గొన్నారు.

భిక్షం స్ఫూర్తితో పోరాడాలి



నెహ్రూసెంటర్ : కార్మిక పక్షపాతి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తోట భిక్షం స్ఫూర్తితో కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. భిక్షం మూడో వర్ధంతి సభను సోమవారం నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సోమయ్య, నాయకులు రాజు, ఉపేందర్, రాజమౌళి, వెంకన్న, శ్యామ్, శ్రీను, దర్గయ్య, భిక్షం కుటుంబసభ్యులు శ్రీనివాస్, యాకయ్య పాల్గొన్నారు.

రైలునుంచి జారిపడి యువకుడి మృతి

నర్సింహులపేట : మండలంలోని నర్సింహపురం బంజర శివారు లాలి తండాకు చెందిన గుగులోత్ చంద్రకాంత్(27)రైలు నుంచి జారిపడి మృతిచెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. ఉద్యోగరీత్యా చంద్రకాంత్ అక్క మహారాష్ట్రలో ఉంటుంది. కాగా కుటుంబ సభ్యులతో కలసి పదిరోజుల క్రితం వారు అక్కడికి వెళ్లారు. రైలులో తిరిగి ఇంటికి వస్తుండగా సిర్పూర్ కాగజ్ నగర్ దాటిన తర్వాత బాత్‌రూంకు వెళ్లి పక్కనే వాష్‌బేషన్ వద్ద చేతులు శుభ్రంచేసుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి రైలునుంచి కిందపడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి మూడు నెలల క్రితమే వివాహం అయింది. శవ పంచనామా అనంతరం సోమవారం మృతదేహాన్ని లాలితండాకు తీసుకొచ్చారు. విషయం తెలియగానే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ


నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ లైన్‌లపై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో వెంటనే ఆశాఖ సిబ్బందితో కలసి పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు సోమవారం విద్యుత్ శాఖ ఎస్ఈ జె.నరేష్ తెలిపారు. సర్కిల్ పరిధిలో 10 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, 22 ఇన్సులేటర్లు, 12 డిస్కంలు దెబ్బతిన్నాయని, రెండు లైన్లు తెగి కిందపడ్డాయని, 56 ప్రదేశాల్లో చెట్లు విరిగి పడగా ఎన్నికల నేపథ్యంలో విద్యుత్‌ను పునరుద్ధరణ చేశామని ఆయన వివరించారు. కొత్తగూడ, గంగారం, బయ్యారం అడవి ప్రాంతంలో చాలా ప్రదేశాల్లో పిడుగులు పడి విద్యుత్ సేవలకు అంతరాయం ఏర్పడిందని, వెంటనే మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని, టోల్ ఫ్రీ నంబర్ 18004250028 లేదా 1912కు ఫోన్ చేయాలని సూచించారు.

మండలంలో భారీ వర్షం



కొత్తగూడ : మండలంలో ఆదివారం రాత్రి భారీ వర్షంకురిసింది. ఎండాకాలంలో పొలాలు చెరువులను తలపించే విధంగా నీరు నిలిచింది. ఎన్నికల అధికాలు ఆందోళన చెందారు. 104.8 మీ.మీ. వర్షాపాతం నమోదు అయింది.

ఈదురుగాలికి విరిగిన తాటిచెట్లు



కేసముద్రం : మండలంలోని కల్వల గ్రామంలో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురియడంతో మూడు తాటిచెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. దీంతో కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి. అప్రమత్తమైన విద్యుత్ అధికారులు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

దోర్నకల్: కార్యకర్తలతో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్



కేసముద్రం: అర్పనపల్లిలో పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఎమ్మెల్యే



పెద్దవంగర: వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకెళ్తున్న అధికారులు



మన్నెగూడెంలో వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకువస్తున్న సిబ్బంది



పోటెత్తిన ఓటర్లు

గూడూరు : మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 39 గ్రామాల్లో 51 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో తేజావత్‌రాంసింగ్‌తండా శివారు చర్లతండా మోడల్ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,332 ఓట్లకు గాను 968 ఓట్లు పోలై, 72 శాతం ఓటింగ్ జరిగినట్లు పంచాయతీ కార్యదర్శి రోధి తెలిపారు. కాగా మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే మురళీనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత పరిశీలించారు. సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని 51 పోలింగ్ కేంద్రాల్లో 70.3 శాతం ఓటింగ్ నమోదైనట్లు తహసీల్దార్ శ్వేత తెలిపారు. సీఐ బాబూరావు, ఎస్సైలు సీహెచ్. నగేష్, విశ్వతేజ పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మరిపెడలో..

మరిపెడ : మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మధ్యాహ్నం 1గంట వరకు 53.71శాతం, సాయంత్రం 5గటంటల వరకు 70.86 శాతం ప్రజలు ఓటు హక్కును వినియగించుకున్నారు.

బారులుదీరిన ఓటర్లు

మహబూబాబాద్ : మానుకోటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 220 పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 186 పోలింగ్‌బూత్ వద్ద ఓటు వేయడానికి మహిళా ఓటర్లు బారులు దీరారు.

కేసముద్రంలో..

కేసముద్రం : కేసమద్రం, ఇనుగుర్తి మండలాల్లో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. కాగా కల్వల, అమీనాపురం, కేసముద్రం స్టేషన్‌లలో పోలింగ్ బూత్‌ల ఈవీఎంలు మొరాయించాయి. అమీనాపురంలో వీవీప్యాట్‌ను మార్చారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కేసముద్రం మండలంలోని ఆయా గ్రామాల్లో, ఇనుగుర్తి గ్రామాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కేసముద్రం స్టేషన్‌కు చెందిన ఓలం బుచ్చిలింగం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ఆపరేషన్ కాగా డిశ్చార్జి అయిన వెంటనే నేరుగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు.

గార్ల మండలంలో 71.06% పోలింగ్ నమోదు

గార్ల : గార్ల మండలంలో 71.06% పోలింగ్ నమోదైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి, తహసీల్దార్ కె.రవీందర్ సోమవారం తెలిపారు. మండలంలో 30,399 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 21,603 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

బయ్యారంలో 69.64 శాతం ఓటింగ్ నమోదు

బయ్యారం : మండలంలోని 29 పంచాయతీల పరిధిలోని 44 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలో 38,092 ఓటర్లకు గాను 26,530 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 69.64 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ సరళిని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎన్డీ అభ్యర్థి మోకాల్ల మురళీకృష్ణ మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్డీ అభ్యర్థి

న్యూడెమోక్రసీ పార్టీ తరపున మహబూబాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసిన పందిపంపుల గ్రామానికి చెందిన మోకాళ్ల మురళీకృష్ణ మండలంలోని భీమ్లాతండాలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.



కురవి: ఓటింగ్ సరళిని తెలుసుకుంటున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ దంపతులు



ఓటు వేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



ఓటువేసిన విద్యుత్ శాఖ ఎస్ఈ జనగాం నరేష్



చిన్నగూడూరు : ఓటువేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



ఓటు హక్కు వినియోగించుకున్న 90 ఏళ్ల గిరిజన వృద్ధురాలు



కొత్తగూడ: ఓటు వేసిన ట్రాన్స్‌జెండర్

మానుకోటలో ప్రశాంతంగా..

మహబూబాబాద్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మహబూబాబాద్ మండలంలో సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ జరిగిన తీరును పరిశీలించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిందురెడ్డి దంపతులు వారి స్వస్థలమైన మండలంలోని రెడ్యాల గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబాబాద్ ఎంపీపీ భూక్యా మౌనిక మండలంలోని లక్ష్మీపురం తండా గ్రామంలో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గంగారంలో..

గంగారం : మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలు సోమవారం గంగారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా ముగిశాయి. మహిళలు ఉదయం నుండి బారులు తీరిన తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని మడగూడెం గ్రామంలో ఓటు హక్కును మహబూబాబాద్ విద్యుత్‌శాఖ ఎస్ఈ జనగాం నరేష్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

ప్రశాంతంగా పోలింగ్

కురవి : సీరోలు, కురవి మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఎంపీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. కురవి మండల కేంద్రంలోని పాఠశాలల్లో ఓటింగ్ సరళిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ పరిశీలించారు. మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్ద తండా ప్రాథమిక పాఠశాలలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీరోలు మండల కేంద్రం శివారు కలెక్టర్ తండాలో మాజీ ఐఏఎస్ తేజావత్ రాంచంద్రునాయక్ ఓటు వేశారు. సీరోలు ఉప్పరిగూడెం శివారు హట్యా తండాలో రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యుడు మాలోత్ నెహ్రూనాయక్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

డోర్నకల్ : డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని 10 గ్రామాల్లో 31 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పలు గ్రామాల్లో పర్యటించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజా ప్రతినిధులు

మరిపెడరూరల్ : మరిపెడ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. మొదటి సారి ఓటు హక్కు వచ్చి యువత క్యూలో బారులుదీరి ఓటు హక్కును వినియోగించుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఎల్లంపేటలో 90ఏళ్ల వృద్ధురాలు నాగమ్మ వీల్ చైర్‌లో వచ్చి ఓటును వినియోగించుకున్నారు.

కొత్తగూడ : కొత్తగూడ ఏజెన్సీలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలారం, సాదిరెడ్డిపల్లి పోలింగ్ బూత్‌ల్లో వీవీప్యాట్ పని చేయక అరగంట ఓటర్లు క్యూలో వేచి ఉన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గూడూరు సీఐ బాబూరావు పర్యవేక్షించారు. మండలంలోని కుందెనపల్లి గ్రామానికి చెందిన ఓటర్లు మూడు కిలోమీటర్ల దూరంలోని జంగవానిగూడెం పోలింగ్ బూత్‌లో ఓటు వేసేందుకు ట్రాక్టర్‌పై తరలి వచ్చారు. మండలంలోని ఏకైక ట్రాన్స్‌జెండర్ వెంకటేష్ సాధిరెడ్డిపల్లిలో ఓటును వినియోగించుకున్నాడు. మండలంలో మొత్తం 23,460 మంది ఓటర్లు ఉండగా 73శాతం ఓటు నమోదైంది.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా 15 పోలింగ్ కేంద్రాల్లో 74.48 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలోని చిన్నగూడూరు, ఉగ్గంపల్లి గ్రామాల్లో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పోలింగ్ సరళిని పరిశీలించారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : మండలంలోని 26 పోలింగ్ కేంద్రాల్లో 24,459 ఓటర్లకు గాను 18,153 మంది ఓటును వినియోగించుకున్నారు. మండలంలో 74.2 శాతం ఓటింగ్ నమోదైనట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీఓ శ్రీను, ఎస్సై గండ్రాతి సతీష్ ఓటర్లకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు. నర్సింహులపేట, పడమటిగూడెం గ్రామాల్లో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ ఓటింగ్ సరళిని పరిశీలించారు.

తొర్రూరులో..

తొర్రూరు /తొర్రూరు రూరల్ : తొర్రూరు పట్టణంతో పాటు 29 గ్రామాల్లో 70 శాతం మేర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఆయా గ్రామాల్లోని 57 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సాఫీగా నిర్వహించారు.ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

దంతాలపల్లి : మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన 30 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి మండల వ్యాప్తంగా 78.86 శాతం ఓట్లు పోలైనట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రూర్ డీఎస్పీ సురేష్‌బాబు తదితరులు పరిశీలించారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 24,98 ఓటర్లు ఉండగా 18,252 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని అవుతాపురంలో ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



దంతాలపల్లి: దాట్ల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



గార్ల: ఓటు వేసిన ఐదుగురు అక్కా చెల్లెళ్లు



బయ్యారం: ఓటు వేసిన ఎన్డీ అభ్యర్థి మురళీకృష్ణ



గార్ల మండలంలో ఓటింగ్ సరళిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



కేసముద్రం: కల్వలలో వీల్‌చైర్లలో వృద్ధులను పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న స్థానికులు



గంగారంలో బారులుదీరిన మహిళలు



గార్ల పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన ఓటర్లు



ఓటు వేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



మహబూబాబాద్: ఆమనగల్ గ్రామంలో..



ఓటు వేసిన మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



కొత్తగూడ: కుందెనపల్లి నుంచి జంగవానిగూడెంలో ఓటు వేసేందుకు ట్రాక్టర్‌లో వెళ్తున్న ఓటర్లు



మహబూబాబాద్: దామ్య తండాలో ఓటుహక్కు వినియోగించుకున్న యువకులు



తొర్రూరు పట్టణంలోని ఉన్నత పాఠశాలలో..



నర్సింహులపేట: కొమ్ములవంచలో..



మరిపెడరూరల్: బావోజిగూడెంలో..



బయ్యారం: మండలంలో గంధంపల్లిలో..



మరిపెడలో బారులుదీరిన ఓటర్లు

రైతులను ఆదుకోవాలి

ఖానాపురం : అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బుధరావుపేటలో వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. బాధిత రైతులను ఓదార్చి మాట్లాడారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నియోజకవర్గ పరిధిలో భారీగా వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. వరి పంట నేలవాలగా ధాన్యం భారీగా తడిసిందని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్ / కురవి : 2024–25 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలోని ఐదు ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీబీఎస్ఈ సిలబస్‌లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, నోడల్ ప్రిన్సిపాల్ ఎస్.చైతన్య సోమవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీబీఎస్ఈ సిలబస్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో ప్రవేశం పొందుటకు 2023–24 విద్యా సంవత్సరంలో స్టేట్ లేదా సెంట్రల్ సిలబస్ ఎస్సెస్సీలో ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికల నుంచి ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈఎంఆర్ఎస్ సీరోలులో సీఈసీలో బాలికలు–9, ఎంపీసీలో బాలికలు–2, బైపీసీలో బాలికలు–6, కురవి కాలేజీలో సీఈసీలో బాలికలు–24, ఈఎంఆర్ఎస్ బయ్యారంలో సీఈసీ బాలికలు–26, ఎంపీసీ బాలికలు–2, బైపీసీ బాలికలు–4, ఈఎంఆర్ఎస్ కొత్తగూడ హెచ్ఈసీ బాలురు–14, బాలికలు–15, ఎంపీసీ బాలికలు–4, బైపీసీ బాలికలు–2, బాలురు–3, ఈఎంఆర్ఎస్ గూడూరులో సీఈసీ బాలురు–12, బాలికలు–11, ఎంపీసీ బాలికలు–10, బాలురు–10, బైపీసీ బాలురు–5 సీట్లకు దరఖాస్తులను ఐదు పాఠశాలల్లో లేదా ఆర్‌సీఓ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న బాలబాలికల ఎంపికలో జీపీఏ/సీబీఎస్ఈ మెరిట్ మార్కుల ఆధారంగా అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 22వ తేదీన కురవిలోని ఈఎంఆర్ఎస్‌లో కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత



బానోత్ విజయ్ (620) ప్రథమ



బూర్క రాజశ్రీ (610) ద్వితీయ

కురవి : మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీబీఎస్ఈ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సంతోష్ సోమవారం పేర్కొన్నారు. ఫిబ్రవరి, మార్చిలో నిర్వహించబడిన సీబీఎస్ఈ ఎస్సెస్సీలో మొదటి సారిగా 101 మంది పరీక్షలు రాయగా 101 మంది ఉత్తీర్ణత సాధించారు. వంద శాతం ఫలితాలు సాధించడానికి ప్రోత్సహించిన ఐఏఎస్ శరత్, తెలంగాణ ప్రభుత్వ గిరిజన శాఖ ప్రధాన కార్యదర్శి, ఏకలవ్య మోడల్ గురుకుల సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తగూడ ఏకలవ్య గురుకుల పాఠశాలలో..

కొత్తగూడ : మండలకేంద్రంలోని ఏకలవ్య గురుకుల పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాలను సోమవారం విడుదల చేయగా, పాఠశాల నుంచి మొదటి బ్యాచ్ విద్యార్థులు 53 మంది పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బానోత్ విజయ్ 700 మార్కులకు గాను 620 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. బూర్క రాజశ్రీ 610 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ప్రిన్సిపాల్ హేమంత్‌నాయక్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

జారిపడి వృద్ధురాలికి గాయం

గార్ల : గార్లలోని బాలికోన్నత పాఠశాలలో ఓటు వేసేందుకు వచ్చిన పుట్టకోట బజార్‌కు చెందిన వృద్ధురాలు రావుల బుచ్చమ్మ జారిపడింది. ఆదివారం వర్షం కురవడంతో పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నీరునిలిచింది. దీంతో బుచ్చమ్మ జారిపడగా చేయి విరిగి వాపు రావడంతో సీహెచ్‌సీకి తరలించారు.